




# యశశ్రీ భవ

నిజమైన కళ అంటే.. కంటికి, చెవులకు ఆనందాన్నిచ్చేది కాదు. మనసును ఆహ్లాదపరిచేది. అలాంటి కళతో జనులను రంజింపజేసేవారు ఎవరైనా చరితార్థులే. అది చిన్నయినా, పెద్దయినా.. కౌతవరం గ్రామానికి చెందిన చిన్నారి యశశ్రీ ఈ కోవకు చెందినదే. నాట్యమంటే.. జీవన వేదమంటూ ఆ చిన్నారి వేసే ప్రతి అడుగు కూచిపూడి నాట్య విశిష్టతను వివరిస్తుంది.



తల్లిదండ్రులు గణేష్‌కుమార్, సోమలతతో..



దేవియశశ్రీ నృత్య ప్రదర్శన

**గుడ్లవల్లేరు :** గుడ్లవల్లేరు మండలం కౌతవరం గ్రామానికి చెందిన పాపిశెట్టి దేవియశశ్రీ కూచిపూడి నాట్యంలో తనదైన ప్రతిభ చాటుతోంది. తన ఎనిమిదో ఏటనే కాలికి గజ్జెకట్టి నాట్యాభ్యాసం ఆరంభించింది. ప్రముఖ నాట్యాచార్యుడు డాక్టర్ చింతా రవిబాలకృష్ణ పర్యవేక్షణలో నాట్యాభ్యాసం చేసిన ఈ చిన్నారి పన్నెండేళ్లకే అనేక ప్రదర్శనలు ఇచ్చింది. వయస్సు అర్హత రీత్యా కూచిపూడి కళాక్షేత్రంలో ప్రవేశం లేనప్పటికీ చిన్నారి ఉత్సుకత చూసి తల్లిదండ్రులు చింతా రవిబాలకృష్ణను కలిసి 2014, ఆగస్టులో శిష్యురాలిగా చేర్చారు.

## 80కిపైగా ప్రదర్శనలు

మండలంలో జరిగే ప్రభుత్వ కార్యక్రమాలు, జన్మభూమి, సంక్రాంతి సంబరాలు, ఆనంద ఆదివారాలు.. ఇలా అన్ని కార్యక్రమాల్లో యశశ్రీ తన ప్రతిభ చాటుతోంది. మచిలీపట్నం ఆనంద ఆదివారంలో ప్రదర్శనలతో, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పర్యాటనపర్వ్‌లో, సీఎం సమక్షంలో నిర్వహించిన మత్స్యకారుల ప్రత్యేక కార్యక్రమంలో ప్రదర్శనలు ఇచ్చింది. ఢిల్లీలో ప్రఖ్యాతిగాంచిన కమానీ ఆడిటోరియంలో కూడా నాట్యం చేసిన యశశ్రీ ఇప్పటివరకు దాదాపు 80కిపైగా ప్రదర్శనలు ఇచ్చి అందరినీ ఆకట్టుకుంది.

## సాధించిన బహుమతులు

- ఏపీ టూరిజం నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రథమ బహుమతి
- జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో జిల్లాలో ప్రథమ బహుమతి
- ఉగాది పురస్కారంతో పాటు జిల్లా, డివిజన్ స్థాయిల్లో వివిధ సంఘాలు నిర్వహించిన అనేక పోటీల్లో బహుమతులు పొందింది.



నటుడు కైకాల సత్యనారాయణతో..



తాను సాధించిన బహుమతులతో

## రెండేళ్ల నుంచే..

రెండేళ్ల వయస్సు నుంచే యశశ్రీ మ్యూజిక్‌కు బాగా స్పందించేది. ఏదైనా పాట ప్లే చేస్తే కానీ, భోజనం కూడా చేసేది కాదు. తందాన..తందాన.. అంటూ వచ్చీరాని మాటలతో డ్యాన్స్ చేసేది. టీవీలో వచ్చే పాటలకు డ్యాన్స్‌లు వేయడం, స్కూల్‌లో చేర్పించాక ఎవరైనా డ్యాన్స్‌లు చేస్తుంటే నేను చేస్తానని మారాం చేసేది.

- సోమలత, యశశ్రీ తల్లి

## కూచిపూడిలో డాక్టరేట్ చేయించాలనే..

మా కుమార్తెను కూచిపూడి నాట్యంలో డాక్టరేట్ చేయించాలని, అనంతరం ఐఏఎస్ చదివించాలన్నదే ఆశ. కళారంగంలో ఉన్న విద్యార్థులను ప్రోత్సహించే కేంద్ర ప్రభుత్వ సెంట్రల్ కల్చరల్ రిసోర్స్ టాలెంట్ స్కాలర్‌షిప్ (సీసీఆర్‌టీ) అరుదైన అవకాశం యశశ్రీకి దక్కింది. కూచిపూడి రంగంలో 10 నుంచి 14 ఏళ్లలోపు కేటగిరిలో వచ్చిన ఐదుగురిలో యశశ్రీ ఒకరు. ఏడాదికి రూ.15వేల చొప్పున 2017 నుంచి 2024 వరకు కేంద్ర ప్రభుత్వం ఈ స్కాలర్‌షిప్ అందజేస్తారు.

- గణేష్‌కుమార్, యశశ్రీ తండ్రి

## అమ్మానాన్న ప్రోత్సాహం, గురువుల దీవెనలతో..

నాకు నాట్యం పట్ల ఉన్న ఇష్టాన్ని గమనించి అమ్మానాన్న నన్నెంతో ప్రోత్సహించారు. నా గురువు బాలకృష్ణ దీవెన, కృషితోనే ఇన్ని ప్రదర్శనలు ఇవ్వగలిగాను. కూచిపూడి  సంస్కృతీ సంప్రదాయాలను నా వంతు బాధ్యతగా దేశవిదేశాల్లో మరింత ముందుకు తీసుకెళ్లాలన్నది లక్ష్యం. బాగా చదువుకుని స్థిరపడ్డాక పేదలకు సాయం చేయడంతో పాటు కొంతమొత్తాన్ని సేవా కార్యక్రమాలకు వినియోగిస్తా.

- దేవియశశ్రీ




# యశశ్రీ భవ

**నిజమైన కళ అంటే.. కంటికి, చెవులకు ఆనందాన్నిచ్చేది కాదు. మనసును ఆహ్లాదపరిచేది. అలాంటి కళతో జనులను రంజింపజేసేవారు ఎవరైనా ఎవరైనా.. అది చిన్నయినా, పెద్దయినా.. కొత్తవరం గ్రామానికి చెందిన చిన్నారి యశశ్రీ అంకితభావం చెందినదే. నాట్యమంటే.. జీవన వేదమంటూ ఆ చిన్నారి వేసే ప్రతి అడుగు కూచిపూడి నాట్య విశిష్టతను వివరిస్తుంది.**



తల్లిదండ్రులు గణేష్‌కుమార్, సోమలతతో..



దేవియశశ్రీ నృత్య ప్రదర్శన

**గుడుపల్లె :** గుడుపల్లె మండలం కొత్తవరం గ్రామానికి చెందిన పాటిబెల్ల దేవియశశ్రీ కూచిపూడి నాట్యంలో తనదైన ప్రతిభ చాటుతోంది. తన ఎనిమిదో ఏటనే కాకినాడ గణేష్(?) నాట్యాభ్యాసం ఆరంభించింది. ప్రముఖ నాట్యాచార్యుడు డాక్టర్ చింతా రవిబాలకృష్ణ పర్యవేక్షణలో నాట్యాభ్యాసం చేసిన ఈ చిన్నారి పన్నెండేళ్లకే అనేక ప్రదర్శనలు ఇచ్చింది. వయస్సు అర్హత రీత్యా కూచిపూడి కళాక్షేత్రంలో ప్రవేశం లేనప్పటికీ చిన్నారి ఉత్సుకత చూసి తల్లిదండ్రులు చింతా రవిబాలకృష్ణను కలిసి 2014, ఆగస్టులో శిష్యురాలిగా చేర్చారు.

## 800కిపైగా ప్రదర్శనలు

మండలంలో జరిగే ప్రభుత్వ కార్యక్రమాలు, జన్మభూమి, సంక్రాంతి సంబరాలు, ఆనంద ఆదివారాలు.. ఇలా అన్ని కార్యక్రమాల్లో యశశ్రీ తన ప్రతిభ చాటుతోంది. మదనపల్లె ఆనంద ఆదివారంలో ప్రదర్శనలతో, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పర్యాటక ఉత్సవాల్లో, సీఎం సమక్షంలో నిర్వహించిన మంత్రుల ప్రత్యేక కార్యక్రమంలో ప్రదర్శనలు ఇచ్చింది. ఢిల్లీలో ప్రఖ్యాతిగాంచిన కమానీ ఆడిటోరియంలో కూడా నాట్యం చేసిన యశశ్రీ ఇప్పటివరకు దాదాపు 800కిపైగా ప్రదర్శనలు ఇచ్చి అందరినీ ఆకట్టుకుంది.

## సాధించిన బహుమతులు

- ఏపీ టూరిజం నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రథమ బహుమతి
- జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో జిల్లాలో ప్రథమ బహుమతి
- ఉగాది పురస్కారంతో పాటు జిల్లా, డివిజన్ స్థాయిల్లో వివిధ సంఘాలు నిర్వహించిన అనేక పోటీల్లో బహుమతులు పొందింది.



నటుడు శైలం సత్యనారాయణతో..



తాను సాధించిన బహుమతులతో

## రెండేళ్ల నుంచే..

రెండేళ్ల వయస్సు నుంచే యశశ్రీ మ్యూజిక్‌కు బాగా స్పందించేది. ఏదైనా పాట ప్లే చేస్తే కాళ్లు, చేతులు కూడా చేసేది కాదు. తందానా.. తందానా.. అంటూ వచ్చేరాని మాటలతో డ్యాన్స్ చేసేది. టీవీలో వచ్చే పాటలకు డ్యాన్సులు వేయడం, స్కూల్‌లో చేర్పించాక ఎవరైనా డ్యాన్సులు చేస్తుంటే నేను చేస్తానని మారాం చేసేది.

**– సోమలత, యశశ్రీ తల్లి**

## కూచిపూడిలో డాక్టరేట్ చేయించాలనే..

మా కుమార్తెను కూచిపూడి నాట్యంలో డాక్టరేట్ చేయించాలని, అనంతరం ఐఏఎస్ చదివించాలన్నదే ఆశ. కళారంగంలో ఉన్న విద్యార్థులను ప్రోత్సహించే కేంద్ర ప్రభుత్వ సెంట్రల్ కల్చరల్ రిసోర్స్ అండ్ ట్రైనింగ్ (సీసీఆర్‌టీ) అరుదైన అవకాశం యశశ్రీకి దక్కింది. కూచిపూడి రంగంలో 10 నుంచి 14 ఏళ్లలోపు కేటగిరీలో వచ్చిన ఐదుగురిలో యశశ్రీ ఒకరు. ఏటా రూ.15వేల చొప్పున 2017 నుంచి 2024 వరకు కేంద్ర ప్రభుత్వం ఈ స్కాలర్‌షిప్ అందజేస్తారు.

**– గణేష్‌కుమార్, యశశ్రీ తండ్రి**

## అమ్మానాన్న ప్రోత్సాహం, గురువుల దీవెనలతో..

నాకు నాట్యం పట్ల ఉన్న ఇష్టాన్ని గమనించి అమ్మానాన్న నన్నెంతో ప్రోత్సహించారు. నా గురువు బాలకృష్ణ దీవెన, కృషితోనే ఇన్ని ప్రదర్శనలు ఇవ్వగలిగాను. కూచిపూడి సంస్కృతీ సంప్రదాయాలను నా వంతు బాధ్యతగా దేశవిదేశాల్లో మరింత ముందుకు తీసుకెళ్లాలన్నది లక్ష్యం. బాగా చదువుకుని స్థిరపడ్డాక పేదలకు సాయం చేయడంతో పాటు కొనసాగుతున్న సేవా కార్యక్రమాలకు వినియోగిస్తా.

**– దేవియశశ్రీ**

# పోలవరం సందర్శనకు మండల నీటిసంఘ కమిటీలు

**కౌతవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే:** మండలంలోని కౌతవరం నీటిపారుదల సబ్‌డివిజన్ పరిధిలోని నీటిసంఘ కమిటీలు గురువారం పోలవరం ప్రాజెక్టు సందర్శనకు వెళ్లారు. ప్రభుత్వ ఆదేశాలతో నీటిపారుదల ఏఈఈ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సులో నీటి సంఘాధ్యక్షులు, డైరెక్టర్లు కలసి పోలవరం ప్రాజెక్ట్ సందర్శించారు. నిర్మాణంలో ఉన్న ప్రధాన హెడ్‌రెగ్యులేటర్, స్పిల్‌వే తదితర పనులను, అక్కడ వాడుతున్న భారీ యంత్రాలను పరిశీలించారు. డెల్టా రైతుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం వ్యయ ప్రయాసల కోర్చి నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్ట్ గురించి నీటిసంఘాల ప్రతినిధులు గ్రామాల్లో అవగాహన, చైతన్యం కల్గించాలని ఈ సందర్శన ప్రధాన ఉద్దేశంగా అధికారులు వెల్లడిస్తున్నారు.



పోలవరం ప్రాజెక్టు వద్ద నీటి సంఘాల ప్రతినిధులు


PATTISEEMA LIFT SCHEME
SALIENT FEATURES:-


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
జలవనరుల శాఖ
పోలవరం ప్రాజెక్టు
సందర్శన యాత్ర
ఇరిగేషన్ సబ్ డివిజన్ - కవుతరం , కృష్ణాజిల్లా


APSRTC








SALIENT FEATURES OF SPILLWAY
Gross Capacity of Spillway: 194.603 TMC
Live Storage of Spillway: 75.20 TMC
Dead Storage of Spillway: 119.403 TMC
Full Reservoir Level (FRL): +45.72 M
Crest Level : +25.72 m
Overall Length of Spillway: 1128.40 m
Trunion Level : +35.50 m
Road Top Level : +54.00 m
Length of Stilling Basin : 110.50 m
Stilling basin Top Level : +7.25 m
Spill Channel Bed Level : +8.80 m
Size of Radial Gate : 16X20.85 m


BEKEM
STOP LOG GATE
WALK WAY BRIDGE
MAX T.W.L 33.490M
POLAVARAM PROJECT SPILLWAY OGEE
POLAVARAM PROJECT










# జగన్‌కు వినతుల వెల్లువ

**గుడ్లవల్లేరు, మే 6 :** వైసీపీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డికి నియోజకవర్గంలోని పలువురు వినతిపత్రాలను అందజేశారు. జగన్ ప్రజా సంకల్పయాత్ర 154వ రోజు గుడ్లవల్లేరు మండలం రెడ్డిపాలెం గ్రామంలో గుడివాడ నియోజకవర్గంలోకి ప్రవేశించింది ఆదివారం నడుపూరు గ్రామం నుంచి ప్రారంభమైన యాత్ర రెడ్డిపాలెం, వడ్లమన్నాడు, వేమవరం, కొండాలమ్మ ఆలయం, మీదుగా కౌతవరం పంచాయతీ కార్యాలయం వరకు సాగింది. సాయంత్రం 4 గంటల నుంచి కౌతవరం, చినహరిజనవాడ, స్కాట్‌పేటమీదుగా కౌతవరం సబ్‌స్టేషన్ సమీపంలో వైసీపీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ నాగేశ్వరరావు ఆధ్వర్యాన న్యాయవాదులతో భేటీ అయ్యారు. అనంతరం కౌతవరం 15వ వార్డు మీదుగా గుడ్లవల్లేరు, అంగలూరు శివార్లకు చేరుకున్నారు.

జగన్‌కి పలువురు తమ సమస్యలను తెలుపుతూ వినతిపత్రాలు సమర్పించారు. తొలుత ఆశావర్కర్లు రెడ్డిపాలెంలో జగన్‌ను కలిశారు. 2006లో చేరిన నాటి నుంచి తమ పనినిబట్టి 1,000 నుంచి 1,500 మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. తమకు రూ.6వేల నెల వేతనం, భీమాసౌకర్యం తదితరాలు కల్పించాలని కోరారు. వడ్లమన్నాడు, కౌతవరం 1వార్డులకు చెందిన ప్రజలు తమకు ఇళ్ల స్థలాలు ఇప్పించాలని ఎం.నాగబాబు, అడ్వొకేట్ మహాలక్ష్మి ఆధ్వర్యంలో జగన్‌కు వినతిపత్రాలు సమర్పించారు. వడ్లమన్నాడు గ్రామానికి చెందిన రైతు పెన్నేరు రామ్మోహనరావు, అతని తల్లి నాంచారమ్మ జగన్‌ను కలసి చంద్రబాబు తమకు రుణమాఫీ చేస్తూ పత్రం ఇచ్చినా ఇక్కడ సొసైటీ అధ్యక్షుడు గోపి తమను వదిలిపెట్టడం లేదని బ్యాంక్‌కు రుణం కట్టాల్సిందేనని ఒత్తిడి చేస్తున్నాడని ఆరోపించారు. జగన్ మాట్లాడుతూ రుణమాఫీ పత్రాలతో రాష్ట్రమంతటా అలాగే ఉందన్నారు. 'మీ సమస్య పరిష్కరిస్తానని' ఎమ్మెల్యే నాని వారికి భరోసా ఇచ్చారు.



పాదయాత్రలో అభివాదం చేస్తున్న జగన్ పక్కన ఎమ్మెల్యే కొడాలి నాని

# కొనుగోలు కేంద్రాలతో దళారులకు చెక్

» మినుము రైతుల హర్షం » జిల్లాలోనే అత్యధికంగా కొనుగోళ్లు

**గుడ్లవల్లేరు, మే 7 :** మార్క్ఫెడ్ ద్వారా ప్రభుత్వం మినుము కొనుగోళ్లు చేయించడంతో దళారుల నిలువు దోపిడీకి చెక్ పెట్టినట్టయింది. రైతులు కష్టాల నుంచి గట్టెక్కారు. ఎక్కడికక్కడ నియోజకవర్గాల వారీగా, పంట అధికంగా ఉన్న మండల కేంద్రాల్లో మినుము కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వం రూ.5,400 ధరకు కొనుగోలు చేసింది. బయట రూ.4,200ల నుంచి రూ.4,400ల వరకు రైతు అవసరాన్ని బట్టి దళారులు కొంటున్నారు. జిల్లాలోనే గుడ్లవల్లేరు కేంద్రంలో పెంజంద్ర పీఏసీఎస్ ఆధ్వర్యంలో అధిక కొనుగోళ్ళు జరుగుతున్నాయని మార్క్ఫెడ్ అధికారులు చెబుతున్నారు. గుడ్లవల్లేరు కేంద్రంలో 16 రోజులకు 4,287 క్వింటాళ్ళ మినుము అమ్మకం జరిగింది. ఈ సందర్భంగా రైతులు తమ అభిప్రాయాల్ని ఆంధ్రజ్యోతితో పంచుకున్నారు.





### ఎంత మంది తెచ్చినా కొంటాం



మినుము ఎంత మంది రైతులు తెచ్చినా కొనడానికి సిద్ధంగా ఉన్నాం. 16 రోజుల్లో ఇక్కడ 4,289 క్వింటాళ్ల కొన్నాం. ఈ కేంద్రంలో 20వేల క్వింటాళ్ల అంచనా కాగా నాలుగోవంతు కొనేశాం. జూన్ నెలాఖరు వరకు ఎన్ని తెస్తారో తెచ్చుకోండి కొంటాం. రైతులు ఆందోళన చెందాల్సి పనిలేదు. ఆఖరి గింజవరకు కొనుగోలు చేస్తాం. నాణ్యత ప్రమాణాలకు లోబడి కొంటాం.

**- శ్రీనివాసరావు, మార్క్ఫెడ్ జిల్లా మేనేజర్**

### ప్రభుత్వం కొనకపోతే నిండా మునిగేవాళ్లం..



ప్రభుత్వం మినుము కొనకపోతే అంతంత మాత్రంగా పండిన పంటతో డబ్బు రాక నిలువునా మునిగేవాళ్లం. ఇప్పుడు ఎంతో కొంత బయటపడ్డాం.

**- బీడీల జగన్నాథం, కట్యానిచెరువు**

### బయట అమ్మడం కంటే ఇక్కడే మేలు..



బయట దళారులకు అమ్మడం కంటే ప్రభుత్వానికి అమ్మితే దాదాపు రూ.1000లు అధికంగా వస్తున్నాయి. ఇక్కడ అమ్మడమే మేలు. కొనుగోలు కేంద్రాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి.

**- పామర్తి ప్రసాద్, కౌతవరం**

### రెండోరోజే తీసుకున్నారు



ప్రభుత్వం కొన్నా రేపురా, మాపురా అని తిప్పకుండా ఈపూట శాంపిల్స్ ఇస్తే రెండోరోజు తోలుకుంటున్నారు. కులం, గోత్రం, పార్టీ ఏమి అడగలేదు. రికార్డులు ఉంటే కొనుగోలుచేస్తున్నారు.

**- ఈడే బుచ్చిబాబు, అంగలూరు**

### దళారుల దోపిడీ నుంచి బయట పడ్డాం..



దళారుల దోపీడీ నుంచి చంద్రబాబు కాపాడారు. రైతు ఊహించినంత కాకపోయినా దళారీ దోపిడి నుంచి బయటపడేశారు. చక్కగా కొంటున్నారు.

**- ముక్కు అమలేశ్వరరావు, చింతలగుంట**

# సోడా... సోడా... ఆంధ్రా సోడా



కౌతవరం సమీపంలో నిమ్మ సోడాబళ్లు

## వ్యాపారం బాగానే ఉంది



రెండేళ్ల క్రితం కౌతవరం చెక్‌పోస్టు సమీపంలో బడ్డీ వ్యాపారం చేసుకునే దానిని. అది సరిగ్గా నడకడం లేదని ఈ సోడా వ్యాపారం పెట్టాను. బాగానే సాగుతోంది. కాకపోతే బళ్లు పెరిగాయి. వ్యాపారం పంచుకోవాల్సి వస్తోంది. **- జి. దుర్గాంబిక**

**గుడ్లవల్లేరు, మే 13:** ఆ రహదారిలో ప్రయాణించే బాటసారులకు దాహార్తి తీరుస్తూ, కుటుంబ పోషణ చేస్తుంది నిమ్మసోడా. వేసవిలో కానీ, మామూలు రోజుల్లో కానీ ఎండలో ప్రయాణించేటప్పుడు రోడ్డు పక్కన సోడా కనిపిస్తే ఆగని ప్రయాణికులు ఉండదు. ఆ కోవలోనే గుడివాడ-మచిలీపట్నం ప్రధాన రహదారిలో కౌతవరం సబ్‌స్టేషన్ సమీపంలో వరుసగా నాలుగైదు సోడా బళ్లు ఉంటాయి. ఒకప్పుడు ఒక బండి ఉండగా ఇప్పుడు దాదాపు ఆరుబళ్ల వరకు ఉన్నాయి. సోడాలు తాగేందుకు వచ్చే కస్టమర్లకు సిట్టింగ్ సౌకర్యం కూడా కల్పించారు.

## కస్టమర్ల సౌకర్యం కోసం పేటీఎం



మా నాన్న గోలిసోడా అమ్మేవాడు. నేను హైదరాబాద్‌లో పని చేసుకునే వాడిని. అక్కడ ఈ సోడా మిషన్ చూసి సొంతవాళ్లందరం నాన్నతో కలిసి ఏర్పాటు చేసి ఇక్కడ సోడా వ్యాపారం పెట్టాం. రోజుకి రూ.1500వరకు సంపాదిస్తున్నాను. కస్టమర్‌ల సౌకర్యం కోసం పేటీఎం ద్వారా డబ్బులు చెల్లించవచ్చు!

**- ఈడే వెంకటేశ్వరరావు, వ్యాపారి**



ఆధునిక సోడాలతో నిమ్మసోడా తయారు చేస్తూ ..., చల్లని రంగు సోడా సేవిస్తూ...

# కేంద్ర ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం కర్ణాటక ఎన్నికలు



బాల మురళీకృష్ణ (బాలు)

**గుడ్లవల్లేరు, మే 16:** కేంద్ర ప్రభుత్వ పనితీరును విశ్వసించే కర్ణాటకలో అతి పెద్ద పార్టీగా బీజేపీని అక్కడి ప్రజలు ఎన్ను కున్నారని బీజేపీ పెనమలూరు ఇన్‌చార్జి, కౌతవరం సాయిబాబా మందిర చైర్మన్ కానూరి బాలమురళీకృష్ణ (బాలు) అన్నారు. కర్ణాటకలో బీజేపీ 104సీట్లు సాధించిన సందర్భంగా ఆయన బుధవారం కౌతవరం బాబా ఆలయానికి వచ్చి స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధాని మోదీ, పార్టీ అధ్యక్షుడు అమిత్ షాలు, నిబద్ధతతో దేశాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. మోదీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న తీరుకు దేశవ్యాప్తంగా మద్దతు లభిస్తోందని ఆయన అన్నారు.